ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్నికల అధికారులు

బోనకల్లు, మే 25 : ఈ నెల 27న ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరుగుతున్న సందర్భంగా పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు పున్నం చందర్, రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టభద్రులు వారి ఓటును వినియోగించుకునేందుకు మండలంలోని విద్యావంతులైన ఓటర్లకు బోనకల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ రోజున అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే పట్టభద్రుల ఓటర్లకు ఓటర్ స్లిప్‌లను అందించడం జరిగిందన్నారు. వీరివెంట ఆర్ఐ లక్ష్మణరావు, పంచాయతీ కార్యదర్శి కిరణ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయాలి

మాట్లాడుతున్న కమ్మకోమటి నాగేశ్వరరావు

తిరుమలాయపాలెం, మే 25 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు కమ్మకొమటి నాగేశ్వరావు కోరారు. పిండిప్రోలులో శనివారం జరిగిన పార్టీ మండలస్థాయి జనరల్‌బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేయాలని, రైతుల రుణమాఫీ అమలుచేయాలని కోరారు. సమావేశంలో జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు, మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు యడ్లపల్లి నవీన్, గోకినపల్లి సరోజిని, మీగడ సత్యం, వెన్నబోయిన శ్రీను, నామా అప్పారావు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న పోస్టల్ ఇన్‌స్పెక్టర్‌కు సన్మానం

ఎర్రుపాలెం, మే 25 : మధిర సబ్‌డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్(ఐపీవో) వేము బాజీబాబా బదిలీపై వెళ్తున్న సందర్భంగా శనివారం ఎర్రుపాలెం పోస్టాఫీస్‌లో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది ఎస్.రామకృష్ణారెడ్డి, కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, సంజన, శ్రావణి, బూసురెడ్డి, గోపిరెడ్డి, వెంకయ్య పాల్గొన్నారు.

కారుణ్యకు పలువురు నివాళి

కొణిజర్ల, మే 25: మండలంలోని సిద్ధిక్‌నగర్ గ్రామానికి చెందిన కారుణ్య భద్రాచలంలో ఓ ప్రైవేటు కళాశాలలో నర్సింగ్ చదువుతూ ప్రమాదవశాత్తు మృతిచెందింది. శనివారం ఆమె మృతదేహాన్ని సిద్ధిక్‌నగర్‌లోని స్వగృహానికి తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్‌చైర్మన్ బొర్రా రాజశేఖర్, ఆత్మకమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, పలువురు సందర్శించి నివాళి అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళి అర్పించిన వారిలో కొణిజర్ల మండల అధ్యక్షుడు వడ్డే నారాయణ, కాంగ్రెస్ నాయకులు రాంపూడి రోశయ్య, రాయల పుల్లయ్య, పొట్లపల్లి శేషగిరిరావు, పొదిల హరినాథ్, కొనకంచి మోష, కృష్ణారావు, చింతనిప్పు నర్సింహారావు, షేక్ దాదాసాహేబ్, నున్న భద్రయ్య, పల్లపు కొండలు, షేక్ రహీం, పమ్మీ అశోక్, బాణోతు నరసింహారావు, షేక్ సైదా, శంకర్, తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

సత్తుపల్లి, మే 25: కల్లూరు టౌన్-1 ఫీడర్ పరిధిలో కల్లూరు-ఏ, నారాయణపురం పరిధిలో విద్యుత్ లైన్ మరమ్మతుల కోసం చెట్లను నరుకుతున్నందున ఆదివారం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

కల్లూరులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పిండిప్రోలులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

వైరా రూరల్: ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

పెనుబల్లి: వీఎం బంజరలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తిరుమలాయపాలెం, మే 25 : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. మండలంలోని పిండిప్రోలులో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. నిరుద్యోగుల గొంతుక అసెంబ్లీలో వినిపించేందుకు విద్యావంతుడైన రాకేశ్‌రెడ్డికి ఓట్లువేయాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ వైస్‌చైర్మన్ చామకూరి రాజు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పరికపల్లి చంద్రశేఖర్, నాయకులు పసలాది ముత్తయ్య, దూదిమెట్ల శ్రీను, చామకూరి కిరణ్, వెంకట్, పులుగుజ్జు మహేశ్, సురేశ్ పాల్గొన్నారు.

వీఎం బంజరలో..

పెనుబల్లి, మే 25: ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు సూచించారు. మండలంలోని వీఎం బంజరలో శనివారం పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి అవినీతిపరుడు బ్లాక్‌మెయిలర్ తీన్మార్ మల్లన్న అని, నిజాయితీ పరుడు రాకేశ్‌రెడ్డికి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రసాద్, పెనుబల్లి మాజీ సర్పంచ్ తేజావత్ తావునాయక్, మరీదు చంద్రశేఖర్, పండు, చావలి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కల్లూరులో..

పెనుబల్లి, మే 25: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శనివారం కల్లూరు, శాంతినగర్, మధిరరోడ్డు, ఏకలవ్య కాలనీ, సోమలింగారెడ్డిబజార్, కప్పలబంధం రోడ్డులో శనివారం బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల ప్రసాద్, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ కమిలీ, సోషల్ మీడియా ఇన్‌చార్జి శీలంశెట్టి కిరణ్‌కుమార్, మైనార్టీ నాయకులు సయ్యద్ రవూఫ్, ఇషాక్, అజ్మీరా జమలయ్య, కంభంపాటి బాబురావు, రాచబండ్ల నాగేశ్వరరావు, కంభంపాటి పుల్లారావు, కొత్తపల్లి ఏసు, నల్లగట్ల మారయ్య పాల్గొన్నారు.

కేజీ సిరిపురంలో..

వైరారూరల్, మే 25: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని కేజీ సిరిపురం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు కామినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పరుచూరి రామారావు, ఐనాల కనకరత్నం, మట్టూరి సత్యనారాయణ, నారపోగు అయోధ్య, పుచ్చకాయల బాబు తదితరులు పాల్గొన్నారు.

అదును, పదును చూసి విత్తనాలు విత్తుకోవాలి

ఏవో వీ. నాగేశ్వరరావు

పురుగుమందుల షాపులో తనిఖీలు చేస్తున్న ఏవో నాగేశ్వరరావు

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో ఆర్ వాణి

కారేపల్లి : తనిఖీలు చేస్తున్న అధికారులు

ఖమ్మం రూరల్, మే 25 : పంట పొలాల్లో అదును, పదును చూసి విత్తనాలను విత్తుకోవాలని ఏవో వీ నాగేశ్వరరావు రైతులకు సూచించారు. శనివారం మండలంలోని గుర్రాలపాడు, బారుగూడెం, పోలెపల్లి, కాచిరాజుగూడెం, కస్నాతండ, కొండాపురం గ్రామాలలో రైతు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. పొడి దుక్కులలో విత్తనాలు విత్తుకోవద్దన్నారు. లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలని, బిల్లులు తప్పకుండా తీసుకోవాలన్నారు. కాలం చెల్లిన విత్తనాలను రైతులకు అంటగట్టి సొమ్ము చేసుకోవాలని చూస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ సందర్భంగా తల్లంపాడులోని పురుగుమందుల షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల వ్యవసాయశాఖ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఊరూరా రైతు అవగాహన సదస్సులు

కూసుమంచి, మే 25 : మండలంలో వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే శనివారం మండలంలోని గోరీలపాడు తండ, రాజుపేట బంజర గ్రామాల్లో రైతు అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏవో ఆర్.వాణి రైతులకు అవగాహన కల్పించారు. మరికొద్ది రోజుల్లో వానకాలం సీజన్ పనులు ప్రారంభం కాబోతున్నాయన్నారు. నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వేసవి దుక్కులతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని, రైతులు ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు.

విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలి

ముదిగొండ, మే 25 : విత్తనాల ఎంపికలో రైతులు జాగ్రత్తలు పాటించాలని ఏవో రాధ అన్నారు. మండలంలోని గోకినేపల్లిలో శనివారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గుర్తింపు పొందిన దుఖానాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. సూదూర ప్రాంతంలో ఉన్న షాపుల్లో, ఆన్‌లైన్‌లో విత్తనాలు కొనుగోలు చేస్తే సమస్యలు ఉత్పన్నమవుతాయని, కేసులు నమోదు చేయడానికి ఇబ్బంది పడాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం అనుమతించిన విత్తనాలనే కొనుగోలు చేయాలని, అనుమానాలు ఉంటే ఏఈవోను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో మౌనిక తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

కారేపల్లి, మే 23: నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎం విజయనిర్మల విత్తన షాపు యజమానులను హెచ్చరించారు. శనివారం కారేపల్లిలోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయశాఖ అధికారి కే ఉమామహేశ్వర్‌రెడ్డితో కలిసి తనిఖీలు చేపట్టారు. షాపుల్లోని రికార్డులను పరిశీలించారు. నిల్వ ఉన్న సరుకు వివరాలను ప్రతీ రోజు నోటీస్‌బోర్డుపై అందుబాటులో ఉంచాలన్నారు. అదే విధంగా నాణ్యమైన విత్తనాలను నిర్ణీత ధరలకు అమ్మాలన్నారు. ప్రతి కొనుగోలుదారులకు రసీదులు ఇవ్వాలన్నారు. అనుమతులు లేని బీజీ 3 విత్తనాలు అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ

విత్తనాలు పంపిణీ చేస్తున్న అధికారులు

పెనుబల్లి, మే 25: పెనుబల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, కారాయిగూడెంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఉల్లోజు నర్సింహారావు ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలను శనివారం పంపిణీ చేశారు. జీలుగులు 30 కేజీలు రూ.1116, జనుము 40 కేజీలు రూ.1448 లకు అందజేశారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ప్రసాదరాజు, ఏఈవోలు పాల్గొన్నారు.

ఏడు పీఎస్‌లు, 7వేల మంది ఓటర్లు

పట్టభద్రుల ఎన్నికలకు సర్వం సిద్ధం

ఖమ్మం రూరల్, మే 25 : పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు మండలంలోని 7,177మంది ఓటర్లకు గాను అధికారులు ఏడు పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. మండలంలోని జలగంనగర్, నాయుడుపేట పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ నెల 27న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరుగనుంది. జలగంనగర్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ బూత్ నెం. 295, 296, 297, 298ని ఏర్పాటు చేశారు. నాయుడుపేట ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ బూత్ నెంబర్ 299, 299/ఏ, 300 బూత్‌లను ఏర్పాటు చేశారు. పీఎస్ నెంబర్ 295లో 1,381మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అదేవిధంగా 296పీఎస్‌లో 1290మంది, పీఎస్ 297లో 968మంది, 298పీఎస్‌లో 871మంది తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా నాయుడుపేట పాఠశాలలోని పీఎస్ నెంబర్299లో 740మంది, 299/ఏ పీఎస్‌లో 723మంది, పీఎస్300లో మరో 1204మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

వైరా నియోజకవర్గంలో 11,069 పట్టభద్రుల ఓటర్లు

వైరాటౌన్, మే 25: ఈ నెల 27న జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైరా నియోజకవర్గంలో 11,069 పట్టభద్రులు తమ ఓటును వినియోగించనున్నారు. వైరా మండలంలో మొత్తం 2,830 ఓటర్లకు గాను పురుషులు 1,795, మహిళలు 1,035 మంది, ఏన్కూరు మండలంలో 1,597 మంది ఓటర్లకు గాను పురుషులు 1,070 మంది, మహిళలు 527 మంది, కొణిజర్ల మండలంలో 2,438 మంది ఓటర్లకు గాను పురుషులు 1689 మంది, మహిళలు 749 మంది, జూలూరుపాడు మండలంలో 1,410 మంది ఓటర్లకు గాను పురుషులు 919 మంది, మహిళలు 491 మంది, సింగరేణి మండలంలో 2,794 మంది ఓటర్లకు గాను పురుషులు 1,757 మంది, మహిళలు 1,037 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

కూసుమంచిలో 3,036 మంది ఎమ్మెల్సీ ఓటర్లు

కూసుమంచి, మే, 25 : మండలంలో మొత్తం 3,036 మంది ఎమ్మెల్సీ ఓటర్లు ఉన్నట్లు ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 27న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వివరించారు. కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు. మహిళా ఓటర్లు 2,040 మంది కాగా, పురుషులు 996మంది ఉన్నారన్నారు. వీరిలో దివ్యాంగుల ఓటర్లు 146మంది కాగా, ఏఎస్‌డీ ఓటర్లు మరో 28మంది ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

భీమవరంలో చర్చిని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

సండ్రను సన్మానిస్తున్న చర్చి ఫాస్టర్లు, గ్రామస్తులు

వేంసూరు, మే 25: మండలంలోని భీమవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన చర్చిని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఖమ్మం బిషప్ సగిలి ప్రకాశ్, సునీల్ జయప్రకాశ్‌లు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ కరుణామయుడైన ప్రార్థించే మందిరాన్ని ప్రారంభించుకోవడం శుభపరిణామమన్నారు. సండ్రను బిషప్‌లు, దైవాజనులు ఆశీర్వచనం చేసి సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, మారోజు సురేశ్, బీఆర్ఎస్ మండల కార్యదర్శి కంటే వెంకటేశ్వరరావు, మిరియాల ప్రసాద్, రాంబాబు, ఈనగల్ల సత్యనారాయణ, కోట నగేశ్, ప్రసాద్, యర్రా రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో నేడు విద్యుత్‌కు అంతరాయం

మామిళ్లగూడెం, మే 25 : ఖమ్మం నగరంలో ఆదివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని టీజీఎన్‌పీడీసీఎల్ ఖమ్మం టౌన్-1 ఏఈఈ మౌళిక, టౌన్-3 ఏఈఈ తావుర్యా శనివారం వేరు వేరు ప్రకటనల్లో తెలిపారు. ఖమ్మం టౌన్-1 సెక్షన్ పరిధిలో 33/11కేవీ దానవాయిగూడెం ఉపకేంద్రం పరిధిలో సారథినగర్, వాటర్ వర్క్స్, రాజీవ్ గృహకల్ప 11కేవీ లైన్లకి తగిలే చెట్లకొమ్మలు తొలిగించేందుకు దానవాయిగూడెం ఉపకేంద్రం పరిధిలో సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు సారథినగర్, వెంకటేశ్వరనగర్, పద్మావతినగర్, జూబ్లీస్కూల్ ప్రాంతం, ఫిష్ హౌజ్ లైన్, బైపాస్‌రోడ్డు, గణేశ్‌నగర్ బోర్డు, మేకల నారాయణ బోర్డు కామంచికల్, దారేడు లైన్ల ప్రాంతాలో వినియోగదారులు సహకరించాలని కోరారు. ఖమ్మం టౌన్-3 పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రభుత్వాసుపత్రి, జడ్పీ, పాత కలెక్టరేట్ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు అంతరాయం ఉంటుందని తెలిపారు.

సర్వజ్ఞ విద్యార్థినికి ప్రథమ బహుమతి

ఖమ్మం ఎడ్యుకేషన్, మే 25 : నగరంలోని సర్వజ్ఞ పాఠశాలకు చెందిన విద్యార్థిని ప్రాహిన్యాచౌదరికి పెయింటింగ్‌లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చినట్లు డైరెక్టర్ నీలిమ తెలిపారు. ఆన్‌లైన్ పెయింటింగ్ పోటీల్లో జూనియర్స్ కేటగిరిలో రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి పొందినట్లు పేర్కొన్నారు. విద్యార్థినికి అవార్డుతోపాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. విద్యార్థినిని సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్ రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్ అభినందించారు.

పట్టభద్రులను ఓట్లు అభ్యర్థించాలి

సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లి టౌన్, మే 25 : ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి గ్రాడ్యుయేట్‌ను కలిసి ఓట్లు అభ్యర్థించాలని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాకేశ్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచార సరళిపై మండల నాయకులతో సత్తుపల్లిలోని తన కార్యాలయంలో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ బూత్‌లలో చేపట్టిన ప్రచారం, ఓటరును కలుసుకుంటున్న విధానం తదితర అంశాలను పర్యవేక్షించాలని నాయకులకు సూచించారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి, బ్లాక్ మెయిలర్ తీన్మార్ మల్లన్న నిజస్వరూపం అందరికీ తెలుసని, ఆయనకు, విద్యావంతుడు, సేవాగుణం కలిగిన రాకేశ్‌రెడ్డి మధ్య తేడాను వివరించి ఓట్లు అభ్యర్థించాలన్నారు. మరోసారి గ్రామాల్లో గ్రాడ్యుయేట్ ఓటర్ల వివరాలను చూసుకుని అందరినీ కలిసి ఓట్లను అభ్యర్థించాలని కోరారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, దొడ్డా శంకర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు రఫీ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఉప ఎన్నికకు పకడ్బందీగా ఏర్పాట్లు

కలెక్టర్ వీపీ గౌతమ్

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమ్

మామిళ్లగూడెం, మే 25 : శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక ఏర్పాట్లు జిల్లాలో పకడ్బందీగా చేపట్టినట్లు ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. ఖమ్మంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాలలో చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ శనివారం తనిఖీ చేశారు. రూట్ల వారీగా ఎన్నికల సామగ్రి పంపిణీకి ఏర్పాటు చేసే టేబుళ్లు, టేబుళ్లపై పోలింగ్ కేంద్రాల సంఖ్య, పోలింగ్ సిబ్బందికి చేపట్టాల్సిన వసతుల గురించి అధికారులకు సూచనలు చేశారు. రూట్ మ్యాప్‌ను పోలీస్‌శాఖకు షేర్ చేసి, భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద రెండో విడత శిక్షణకు ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్‌నాయక్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వాకర్స్, క్రీడాకారులకు అనుమతి లేదు..

వరంగల్-ఖమ్మం-నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికలను పురస్కరించుకుని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటు చేసి, పోలింగ్ సామాగ్రి రవాణాకు చర్యలు చేపడుతున్నందున ఆదివారం వాకర్స్, క్రీడాకారులకు మైదానంలోకి అనుమతి లేదని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో రెండ్రోజులపాటు మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా సహకరించాలని కోరారు.

రైతన్నకు జీలుగు విత్తన పరీక్ష

సొసైటీల వద్ద గంటలకొద్దీ పడిగాపులు

వేంసూరు, మే 25 : అడపా దడపా వర్షాలు కురుస్తున్న వర్షాలతో రైతులు వానకాలం సాగుకు సన్నద్ధమవుతున్నారు. కొన్నిచోట్ల ఇప్పటికే దుక్కులు సిద్ధం చేసుకుంటుండగా.. మరి కొన్ని చోట్ల విత్తనాల కోసం ఉరుకులు పరుగులు పెడుతున్నారు. ఖమ్మం జిల్లా వేంసూరు మండలం పల్లెవాడ, లచ్చన్నగూడెం, కందుకూరు, వేంసూరు సొసైటీల పరిధిలోని రైతులకు ఆయా సొసైటీ కార్యాలయాల వద్ద రెండు రోజులుగా జీలుగు విత్తనాలు పంపిణీ చేస్తున్నారు. తమకు విత్తనాలు దొరుకుతాయో? లేదో? అనే ఆత్రుతతో పెద్ద ఎత్తున సొసైటీ కార్యాలయాల వద్దకు చేరుకున్న రైతులు వరుసలో గంటలకొద్దీ నిలబడి ఒకరినొకరు తోసుకుంటూ అవస్థలు పడుతున్నారు. సొసైటీకి సరిపడా విత్తనాలు రాకపోవడంతో తమకు అందవేమోననే ఆందోళనతో రైతులు పోటీ పడుతున్నారు. కందుకూరు, లచ్చన్నగూడెం సొసైటీల పరిధిలో శనివారం విత్తనాల పంపిణీ అనంతరం ఏవో రామ్మోహన్‌ను వివరణ కోరగా.. మండలానికి 2 వేల క్వింటాళ్ల విత్తనాలు రావాల్సి ఉండగా.. 1,500 క్వింటాళ్లు వచ్చాయని వివరించారు. మరో నాలుగైదు రోజుల్లో మిగతా 500 క్వింటాళ్ల విత్తనాలు కూడా అందుబాటులోకి వస్తాయని, వాటిని కూడా రైతులకు అందజేస్తామన్నారు. ప్రస్తుతం ఒక్కో సొసైటీ పరిధిలో 2,005 క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేశామని పేర్కొన్నారు.

లచ్చగూడెం సొసైటీ కార్యాలయం వద్ద జీలుగు విత్తనాల కోసం పాట్లు పడుతున్న రైతులు

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **షేక్ జాన్ బేగం,** S/o : **మైబెల్లి, వయస్సు :** 48 సం||లు, **నివాసం :** దుద్దెపూడి గ్రామము, కొణిజర్ల మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ వైరా సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా పరిషత్, కొణిజర్ల మండలం దుద్దెపూడి గ్రామ పంచాయితీలో చేరిన దుద్దెపూడి గ్రామ రెవిన్యూ రికార్డుకు చెందిన నివేశన స్థలము విస్తీర్ణము చ||గ|| 225లు ఇందుకు సరియగు చ||మీ|| 188.12లు అందు గల ఇ.నెం. 2-67గా గల గృహము యొక్క నిర్మాణ వైశాల్యము ఆర్.సి.సి. 460Sq.Ft అట్టి గృహము యొక్క వయస్సు 10 సం||లు వార్షిక అద్దె రూ. 6,000/-లు, **డాక్యుమెంట్ నెం. 1431/2024** గల అట్టి స్థిరాస్తి గృహసహిత నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు:** బిల్లకంటి బాబు గారి ఇల్లు, **పడమర :** మున్సిపాలిటి రోడ్డు, **ఉత్తరం :** షేక్ హుస్సేన్ సాహెబ్ గారి ఖాళీ స్థలము, **దక్షిణం :** షేక్ మస్తాన్ జానీ గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బుర్రా యశ్వంత్,** S/o : లింగయ్య, **వయస్సు :** 21 సం||లు, **వృత్తి :** కూలీ, **నివాసం :** తాళ్ళచెరువు గ్రామము, తిరుమలాయపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అష్యూరెన్సుల రిజిష్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిష్ట్రారు వారి అధికార పరిధిలో, ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం మండలం, తాళ్ళచెరువు రెవిన్యూ పరిధిలో, తాళ్ళచెరువు గ్రామ కంఠ పరిధిలోని, తాళ్ళచెరువు నందు గల ఇ.నెం. 1-124A (Assesment No. 207)గా గల A.C. Sheet Roof House, నిర్మాణ వైశాల్యం A.C. Sheet Roof House : 450-25 Sq.Fts., మరియు తత్సంబంధిత ఖాళీ స్థలము యుక్తముగా గల మొత్తం విస్తీర్ణం. 261-80 చ||గ|| = 218-89 చ||మీ|| మరియు అందుగల సమస్త శానిటరీ, ఫిక్చర్స్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్‌తో సహా, **డాక్యుమెంట్ నెం. 1849/2024** గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు:** 9'-0'' Wide Road, **పడమర :** GP Road, **ఉత్తరం :** House of R.Venkaiah, **దక్షిణం :** GP Road,

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-1** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **రకిరెడ్డి అనంతరెడ్డి,** S/o : **(లేటు) బస్విరెడ్డి, వయస్సు :** 42 సం||లు, **వృత్తి :** వ్యవసాయం, **నివాసం :** ఇ.నెం. 2-231/23/డి, శ్రీనగర్ కాలనీ, గొల్లగూడెం గ్రామపంచాయితీ, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **4** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా కూసుమంచి, ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్ ఖమ్మం రూరల్ మండలం కైకొండాయిగూడెం గ్రామ పంచాయితీ, మల్లెమడుగు రెవిన్యూ గ్రామ సర్వే నెం. 203/అ మరియు 206/అ మి.లే 1వ ఐటమ్‌లో గల ఖాళీ స్థలము ప్లాటు నెం. 2 మొత్తం విస్తీర్ణం 201-00 చ||గ|| = 168-05 చ||మీ||లు, **డాక్యుమెంట్ నెం. 3404/2011** గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు:** ప్లాటు నెం. 17, **పడమర :** 30'-0'' వెడల్పు గల ప్రపోజుడు రోడ్డు, **ఉత్తరం :** ప్లాటు నెం.3, **దక్షిణం :** ప్లాటు నెం.1,

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ఖమ్మంపాటి బాబురావు,** S/o : **(లేటు) అప్పారావు, వయస్సు :** 38 సం||లు, **వృత్తి :** ఆర్.యం.పి. **నివాసం :** ఖాన్‌ఖాన్ పేట గ్రామం, కల్లూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిష్ట్రారు, జిల్లా పరిషత్ ఖమ్మం, కల్లూరు సబ్ రిజిష్ట్రారు వారి ఆఫీసు పరిధిలోని కల్లూరు మండలం, కల్లూరు గ్రామ పంచాయితీ, ఖాన్‌ఖాన్‌పేట రెవిన్యూ గ్రామంలో సర్వే నెం. 1/రూ/అ మింజుమలె ప్రైమరీ స్కూల్ ఏరియాలో గల విస్తీర్ణం : 316-66 చ||గ||లకు సమానమగు 264.72 చ||మీ|| నివేశన స్థలము మరియు సదరు స్థలములో 14-135/2/3 ఇంటి నెంబరు గల ఆర్.సి.సి. బిల్డింగు వైశాల్యం 64-00 చ||అ|| మరియు ఇందు గల విద్యుత్ ఫిట్టింగ్స్, సమస్త ఫిక్చర్స్ యుక్తముగా **డాక్యుమెంట్ నెం. 98/2022** గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు:** మేరుగు మారేష్ గారి ఇల్లు, **పడమర :** గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం :** గ్రామ పంచాయితీ రోడ్డు, **దక్షిణం :** ఖమ్మంపాటి లక్ష్మయ్య గారి స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616